గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

-డిప్యుటీ డిఎంహెచ్ఓ సుధారాణి

శ్రీకాళహస్తి, నవంబర్ 4 ప్రభాతవార్త : గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా లేదా ప్రోత్సహించినా, సహకరించినా వారికి మూడు సంవత్సరాలు జైలుశిక్షతోపాటు రూ.50వేలు జరిమానా తొలి తప్పుగా విధిస్తారని డిప్యుటీ డిఎంహెచ్ఓ సుధారాణి హెచ్చరించారు. శుక్రవారం ఆర్డీవో కెఎస్.రామారావు సమక్షంలో జరిగిన సమావేశానికి డిప్యుటీ డిఎంహెచ్ఓ, టుటౌన్‌సిఐ భాస్కర్‌నాయక్, ఎస్ఐ తిమ్మయ్య, ఎపిపి శేఖర్, గైనకాలజిస్టు డాక్టర్ హరిత, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ప్రసూన, విద్యా శాఖ నుంచి ఎంఈవో భువనేశ్వరి, డాక్టర్లు రమేష్, శాంతి, ఐసిడిఎస్ సిడిపిఓలు శాంతిదుర్గ, ఫర్జానాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యుటీ డిఎంహెచ్ఓ సుధారాణి మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల్లో గర్భస్థ నిర్ధారణ పరీక్షలు చేస్తే తొలి తప్పుగా భావించి రూ.50వేలు జరిమానా, రెండోసారి తప్పు చేస్తే ఐదు సంవత్సరాల శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తారన్నారు. వైద్యులు, ఇతర ఆరోగ్య సిబ్బంది ఇలాంటి నేరానికి పాల్పడినట్లు తెలిస్తే వెంటనే మెడికల్ కౌన్సిల్‌కు తెలియజేస్తే రిజిస్ట్రేషన్ రద్దుచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్డీవో కెఎస్.రామారావు మాట్లాడు తూ ప్రస్తుతం సచివాల సిబ్బంది, వాలంటీర్ల వ్యవస్థ, మహిళా పోలీసులు, ఆశా కార్యకర్తలతో కలసి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు జరపడం ద్వారా పిసిపిఎన్‌డిటి చట్టం గురించి ప్రజలకు తెలియ జేయాలని, యుక్త వయస్సు పిల్లలు చదువు కుంటున్నపుడే మంచి సంప్రదాయాలు, విలువలతో కూడిన విద్యను అందుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు రావాలని కోరారు. గర్భస్రావం జరిగేందుకు మందుల దుకాణాల యజమానులు మాత్రలను అమ్మకాలు జరుగుతున్న విషయం ఉందని దీనీ ద్వారా కలిగే దుష్ప్రభావాలు విఫరీతంగా ఉంటాయన్నారు. మరోసారి మున్సిపల్ కార్యాలయంలో డివిజన్‌స్థాయిలో ఎన్జీవోలు, స్వయం సహాయక సంఘాలతో కలసి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, తొట్టంబేడు పిహెచ్‌సి హెల్త్‌సూపర్‌వైజర్ కామరాజు, ఎన్జీవోలు, స్టెప్స్, ప్రగతి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

సస్పెన్స్‌కు తెర

- ఎట్టకేలకు డిఇఓగా విజకేంద్రరావు బాధ్యతలు స్వీకరణ

జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న విజయేంద్రరావు

చిత్తూరు, నవంబర్ 4 ప్రభాతవార్త: జిల్లా విద్యాశాఖలో గత కొన్ని రోజులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎవరు అనే విషయంపై కొనసాగుతున్న సస్పెన్స్‌కు తెర వీడింది. జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఎఓ-1 విజయేంద్రరావు శుక్రవారం డిఇఓగా బాధ్యతలు స్వీకరించారు. విద్యాశాఖ కమీషనర్ రమేష్ డిఇఓగా విజయేంద్రరావును నియమిస్తూ ఇటీవల నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు డిఇఓగా బాధ్యతలు స్వీకరించ డానికి వెళ్ళిన విజయేంద్ర రావుకు ఇది వరకు డిఇఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీరామ్ పురుషోత్తం విజయేంద్రరావుకు బాధ్యతలు అప్పగించలేదు. డిఇఓగా నియమితులైన విజయేంద్ర రావును మొదట కలెక్టర్‌ను కలిసి వచ్చి తన నుండి బాధ్యతలు స్వీకరించాలని పేర్కొనడంతో గత పది రోజులుగా డిఇఓ విజయేంద్రరావు బాధ్యతలు స్వీకరించని పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో డిఇఓగా నియమి తులైన విజయేంద్రరావు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యుటీ సిఎం నారాయణస్వామి తదితరులను కలిసి డిఇఓగా నియమితులైన తాను బాధ్యతలు స్వీకరించడానికి సహకరించాలని కోరారు. ఈ మేరకు మంత్రులు కలెక్టర్‌ను కలిసి ఆపై బాధ్యతలు స్వీకరించాలని చెప్పడంతో విజయేంద్రరావు కలెక్టర్ హరినారాయణన్‌ను కలిశారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఇక్కడ డిఇఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీరామ్ పురుషోత్తం ఎవరికి చెప్పకుండా డిఇఓ పోస్టు నుండి రిలీవ్ అయి విజయవాడ విద్యాశాఖ కమీషనర్ కార్యాలయం మోడల్ స్కూల్ ఎఎంఓగా వెళ్ళి బాధ్యతలు స్వీకరించారు. డిఇఓ పోస్టు నుండి శ్రీరామ్ పురుషోత్తం తనకు తానుగా రిలీవ్ అయి విజయవాడ విద్యాశాఖ కమీషనర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించడంతో అప్పటికే డిఇఓగా బాధ్యతలు స్వీకరించడానికి మంత్రులు, జిల్లా కలెక్టర్ల అనుమతి తీసుకొని విజయేంద్రరావు శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో డిఇఓగా బాధ్యతలు స్వీకరించారు.

రాకెట్ ప్రదర్శనల్లో మార్క్3పై విద్యార్థుల ఆసక్తి

- రాజధానిలో అలరించిన షార్ రాకెట్ నమూనాలు

శ్రీహరికోట (తడ), నవంబర్ 4 ప్రభాతవార్త : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, అణు ఇంధన శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏపీ రాజధానిలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన చిన్నాపెద్దా తేడా లేకుండా అందరినీ అలరిస్తోంది. ఏపీఎస్ ఆర్ఎం యూనివర్శిటీ క్యాంపస్‌లో మూడు రోజుల పాటు ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. బెంగళూరు కేంద్రంగా ఉన్న ఇండియన్ అకాడమి ఆఫ్ సైన్సెస్ 88వ వార్షిక సమావేశాల్లో భాగంగా ఈసారి ఇస్రో కూడా తమ రాకెట్ విజ్ఞానాన్ని అక్కడ ప్రదర్శిస్తోంది. ప్రముఖులు హాజరవుతున్న ఈ ప్రదర్శనలో షార్ నుంచి ప్రయోగించిన వివిధ రకాల రాకెట్ నమూనాలపై విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ముందుగానే రిజిస్టర్ చేసుకున్న రోజుకు ఐదువేల మంది గుంటూరు, సమీప ప్రాంతాల విద్యార్థులు ఈ విజ్ఞాన ప్రదర్శనకు విచ్చేస్తున్నారు. ఇందులో ఎస్ఎల్‌వీ, ఏఎస్ఎల్‌వీ, ఎస్ఎస్ఎల్‌వి వంటి చిన్న రాకెట్ నమూనాలతో పాటు పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ మార్క్3 లాంటి పెద్ద రాకెట్ నమూనాలు కూడా ఎగ్జిబిషన్ ముందు వరుసలో ఉంచారు. వీటిలో ఇటీవల యూకే ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లిన మార్క్3 (ఎల్‌వీఎం3 ఎం2) రాకెట్‌పై ఎక్కువ మంది మక్కువ చూపినట్లు తెలుస్తోంది. ఈ విజ్ఞాన ప్రదర్శనలో షార్ నుంచి ప్రత్యేకంగా వెళ్లిన మొబైల్ వాహనం వద్ద రద్దీ పెరిగింది. ఈ వాహనంలో భారత అంతరిక్ష ప్రగతిని గురించిన వీడియో ప్రదర్శన ఆకట్టుకుంటోంది. ఆరంభం నుంచి ఇస్రో చేపట్టిన కార్యక్రమాలు ఇందులో చూపిస్తున్నారు. విద్యార్థులు ఎక్కువగా రాకెట్ నమూనాల వద్ద నిల్చుని ఫొటోలు దిగుతూ సందడి చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరిస్తే కదా!

- చర్చించడానికి 11 అంశాలతో అజెండా
- నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

జిల్లా పరిషత్ కార్యాలయం

చిత్తూరు, నవంబర్ 4 ప్రభాతవార్త: జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి శనివారం జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన జడ్పీ సమావేశభవనంలో జడ్పీ సర్వసభ్య సమావేశం జరుగనుంది. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్, డిప్యుటీ సిఎం నారాయణస్వామి, జిల్లా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజాలు, ఎంపీలు రెడ్డప్ప, మిథున్‌రెడ్డిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటిసీ సభ్యులు, ఎంపిపిలు హాజరు కానున్నారు. జడ్పీ సమావేశంలో సమస్యలపై జరిగే చర్చ, వాటికి లభించే పరిష్కారాల కోసం జిల్లా ప్రజానీకం ఎదురు చూస్తున్నారు. జడ్పీ సమావేశంలో చర్చించడానికి జడ్పీ పాలకవర్గం 11 అంశాలతో కూడిన అజెండాను సిద్ధం చేసింది. ప్రస్తుతం వర్షాల సీజన్ కావడం, రబీ సీజన్ కొనసాగుతుండటంతో జడ్పీ సమావేశం వ్యవసాయంపై చర్యకు అగ్రతాంబులం కల్పించింది. జడ్పీ సమావేశ అజెండాలో మొదటి అంశంగా వ్యవసాయ రంగంపై చర్చ జరుగనుంది. అలాగే ఈ సమావేశంలో విద్యాశాఖ, సమగ్ర శిక్షాభియాన్, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా, గృహ నిర్మాణం, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ, జిల్లా మంచినీటి యాజమాన్య సంస్థలపై సమగ్రంగా చర్చించడానికి జడ్పీ పాలకవర్గం అజెండా అంశాల్లో పొందుపరచింది. జిల్లాలో ప్రస్తుతం ఈశాన్య రుతుపవనాలతో వర్షాలు కురుస్తుండటం రబీ సీజన్‌లో రైతులకు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశం సమగ్రంగా చర్చించనుంది. అలాగే జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం పెంచి సేంద్రీయ వ్యవసాయం విస్తీర్ణం పెంచడంపై రైతుల్లో అవగాహన కల్పించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం దృష్టి కేంద్రీకరించనుంది. అలాగే రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చేయడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో సభ్యులు చర్చించనున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం నాడు-నేడు కార్యక్రమంలో పాఠశాలల ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మొదటి దశ నాడు-నేడు కార్యక్రమం కింద పనులు చేపట్టిన పాఠశాలల్లో చాలా వరకు పనులు పూర్తి అయ్యాయి. ప్రస్తుతం జిల్లాలో నాడు-నేడు రెండవ విడత పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అలాగే ప్రజల ఆరోగ్యంపై ఈ సమావేశంలో తీవ్రంగా చర్చించనున్నారు. జిల్లా ప్రజల ఆరోగ్య విషయంలో కీలక పాత్ర పోషించే జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పోస్టు గత కొన్ని రోజులుగా ఖాళీగా వుంది. జిల్లాల పునర్విభజన జరిగిన అనంతరం ఏర్పడిన పరిణామాల్లో ఇక్కడ డిఎంహెచ్ఓగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీహరిని ప్రభుత్వం తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమించింది. అయితే చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ఎవరిని నియమించకపోవడంతో ప్రస్తుతం డాక్టర్ శ్రీహరినే రెండు జిల్లాలకు డిఎంహెచ్ఓగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఇటీవల అనంతపురం జిల్లా నుండి నరసింహారెడ్డిని ప్రభుత్వం చిత్తూరు జిల్లా డిఎంహెచ్ఓగా నియమించిన ప్పటికీ ఆయన విధుల్లో చేరకపోవడంతో ఇప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పోస్టు ఖాళీగా కొట్టుమిట్టాడుతుంది. ఈ సమావేశంలో ప్రజారోగ్యంతో మూడిపడి వున్న డిఎంహెచ్ఓ పోస్టు సత్వర భర్తీ కోసం సభ్యులు చర్చించాల్సి వుంది. అలాగే జిల్లాలో ఇళ్ళ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. జిల్లాలో 1.74 లక్షల ఇళ్ళు మంజూరైనప్పటికీ ఇప్పటికీ నగరాలు, పట్టణాలు మండల ఏంద్రాలు, గ్రామ పంచాయతీల పరిధిలో అర్హులైన వారికి ఇంటి పట్టాలు పంపిణీ చేయని పరిస్థితి నెలకొంది. నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో ప్రభుత్వ స్థలాల కొరత ఏర్పడటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకొన్న 90 రోజులకు ఎట్టి పరిస్థితుల్లోను ఇంటి పట్టా మంజూరు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ జిల్లాలో మాత్రం ఈ ఆదేశాలు అమలుకు నోచుకోలేకుండా పోతున్నాయి. ఇళ్ళ స్థలాలపై ఈ సమావేశం చర్చించి తగు చర్యలు తీసుకొని అర్హులైన వారికి ఇంటి పట్టాలు అందేలా చూడాల్సిన అవసరం ఎంతైనా వుంది. అలాగే ఉపాధి పనుల ప్రణాళిక క్షేత్ర స్థాయిలో ఉపాధి సిబ్బంది సిద్ధం చేస్తున్నారు. ఉపాధి పనులు చేపట్టడానికి నిధులు సమృద్ధిగా వున్నప్పటికీ వర్షాకాలం కావడంతో వంకలు, వాగులు, చెరువులు, కుంటల్లో నీటి ప్రవాహం వుండటంతో పనులు చేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పనులకు ప్రత్నామ్నాయ పనులను గుర్తించి కూలీలతో పనులు చేపట్టి ఉపాధి కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత జడ్పీ సమావేశంపై వుంది.

ధర్మరథాలు ఇక విద్యుత్‌తోనే

నూతనంగా రానున్న 10 బస్సులు !

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

ప్రతిరోజూ లక్షమంది భక్తులు వస్తున్న తిరుమలకొండపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా భక్తులను చేరవేసే "ధర్మరథాలు(ఉచిత బస్సులు)స్థానంలో విద్యుత్‌తో నడిచేవి రానున్నాయి. ఇందుకు ఒలెక్ట్రా సంస్థతో ఇప్పటికే టిటిడి ఒప్పందం కుదుర్చుకుంది. దాతల సహకారంతో, టిటిడి కొనుగోలుచేసిన ఉచిత బస్సుల స్థానంలో తొలుత 15కోట్ల రూపాయలు విలువ చేసే 10 బస్సులను ఒలెక్ట్రా సంస్థ విరాళంగా అందించనుంది. తిరుమలలో ప్రస్తుతం 12 ఉచిత బస్సులు(ధర్మరథాలు) నడుపుతున్నారు. ఇవన్నీ టిటిడి రవాణావిభాగం ఆధ్వర్యంలో ప్రతిరోజూ తెల్లవారుజామున 2గంటల నుంచి రాత్రి 11గంటల వరకు కొండపై పలు ప్రాంతాలకు "ఎ", "బి"రూట్‌ల ప్రకారం నడుస్తున్నాయి. రోజుకు సరాసరి 40వేలమంది వరకు భక్తులను అన్నిచోట్లకు చేరవేస్తున్నాయి. ముఖ్యంగా సిఆర్ఓ కార్యాలయం వద్ద నుంచి ఏఎన్‌సి, జిఎన్‌సి, హెచ్‌విసి, సన్నిధానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఎస్ఎంసి, గోకులం అతిథిగృహం, ఎంబిసి, ఏటిసి, ఎస్వీ మ్యూజియం, మేదరమిట్ట, పాపవినాశనం మార్గం, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, శ్రీవారి ఆలయం సమీపంలోని రాంభగీచా అతిథి గృహాల ప్రాంతం, నందకం, కౌస్తుభం తదితర ప్రాంతాలకు భక్తులను ఉచితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. కాలుష్యనివారణ చర్యలు కూడా ఈ బస్సులు పాటించేలా టిటిడి చర్యలు తీసుకుంది. దేశంలోనే మరే ఇతర ఆలయాలు, పుణ్యక్షేత్రాల్లో భక్తులకు కల్పించని విధంగా ఏడుకొండలపై తిరుమలక్షేత్రంలో భక్తులను ఉచితంగా గమ్యస్థానాలకు చేరవేస్తుండటంలో టిటిడి అధిక ప్రాధాన్యతనిస్తోంది. తిరుమలక్షేత్రం కాలుష్యరహితంగా తీర్చిదిద్దేందుకు డీజిల్‌తో నడిచే వాహనాల స్థానంలో విద్యుత్‌తో నడిచేవి ప్రవేశపెట్టనున్నారు.

మీ కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా సహకారం : మాజీ మంత్రి అమర్

తిరుపతి,నవంబర్ 4ప్రభాతవార్త: పార్టీకోసం చివరివరకు కష్టించి పనిచేసిన కార్యకర్తల,నేతలను పార్టీ ఎప్పుడూ విస్మరించదని, వారికి ఏ కష్టమొచ్చినా నాయకులందరూఅండగా ఉంటారని మాజీమంత్రి ఎన్.అమరనాథరెడ్డి ఆత్మస్థైర్యం కల్పించారు. తిరుపతిలో ఇటీవల మృతిచెందిన తోట వేంకటేశ్వర్లు కుటుంబాన్ని శుక్రవారం సాయంత్రం అమరనాథరెడ్డి, ఆయన సోదరుడు శ్రీనాథరెడ్డి, స్థానిక నాయకులు నరసింహాయాదవ్, ఆర్‌సి మునికృష్ణ, మబ్బుదేవ నారాయణరెడ్డి, రవినాయుడు, 25వ డివిజన్ యువనేత జ్ఞానశేఖర్‌తో కలసి పరామర్శించారు. వెంకటేశ్వర్లు కుమారులు తోట వాసు, తోట స్వర్ణలత, తోట హర్షలను పలకరించి వారికి ధైర్యం చెప్పారు. అలాగే పల్లివీధిలో ఉంటున్న పార్టీ రాష్ట్రనాయకురాలు ఎన్.విజయలక్ష్మి ఇంటికి వెళ్ళిన నేతలు ఆమెను పరామర్శించి ఆరోగ్యసమస్యపై ఆరా తీశారు. ఏ కష్టమొచ్చినా పార్టీ తరపున అందరూ మీకు అండగా ఉంటామని భరోసానిచ్చారు.

పైవేటు కేసుల దాఖలకు ప్రయత్నం!

టిడిపి నాయకులు ఓ ప్రేమ జంటకు సంబంధించిన ఆందోళనల ఫలితం

శ్రీకాళహస్తి, నవంబర్ 4 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ద్వితీయశ్రేణి నాయకులు పోలీసు కేసులతో సతమతమౌతున్నారు. ఓ ప్రేమ జంటకు సంబంధించి చేసిన ఆందోళనల ఫలితం పోలీసు కేసుల్లో ఇరుక్కున్నారు. దాంతో ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు కనుమరుగయ్యారు. రెండు రోజులుగా ఒక్క తెలుగుదేశం నాయకుడు కనబడటం లేదు.అందరూ అండర్ గ్రౌండ్‌కు వెళ్ళారు.ఇక పోలీసులు బనాయించిన కేసులకు సంబంధించి ముందస్తు బెయిల్ కోసం దేశం నాయకత్వం ప్రయత్నిస్తుండగా తమను ఇబ్బంది పెడుతున్న పోలీసులపై ప్రైవేటు కేసులు దాఖలు చేయటానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

దేశం నాయకులపై మూడు కేసులు:

శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీకి చెందిన ద్వితీయశ్రేణి నాయకులపై మూడుకేసులు బనాయించారు. ఓ ప్రేమజంట కు సంబంధించిన అందోళనకు సంబంధించి అబ్బాయి తండ్రి బత్తెయ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఎస్‌పి కార్యాలయం నుంచి ఎండార్స్‌మెంట్ రాగా శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు కేసునమోదు చేసారు.వివరాలు ఇలా ఉన్నాయి. దేశం నాయకులు తన ఇంటిపై దాడి వచ్చి కులం పేరుతో దూషించి కొట్టారంటూ శ్రీకాళహస్తి మండలం రామాపురానికి చెందిన గద్దె చిన్న బత్తెయ్య(70) జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేసారు. ఆయన ఫిర్యాదు మేరకు దేశం నాయకులు 12 మందిపై శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం, అయితే ఈ కేసుకు సంబంధించి సిఐను వివరణ కోరటానికి ప్రయత్నించగా వివరించలేదు. ఎస్ఐను వివరణ కోరగా తనకు తెలియదని దాట వేసారు. డివైయస్‌పిని వివరణ కోరటానికి చరవాణిలో ప్రయత్నించగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఫోన్ తీయలేదు. అయితే కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.బత్తెయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తాను వ్యవసాయ కూలీ అని మాదిగ కులమని తన రెండవ భార్యకు ఒకే ఒక కుమారుడు ఆతని పేరు జి.చంద్రశేఖర్ (28) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడని పేర్కొన్నారు.సుమారు 9నెలల ముందు ఇంటి నుంచి వెళ్ళాడు.అప్పటి నుంచి తాము వెతుకుతున్నామని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా ఓ గుర్తు తెలియని అడబిడ్డ శవం కెవిబిపురం పోలీసు స్టేషన్ కేసు పెట్టారని ఆ శవం శ్రీకాళహస్తి పట్టణం ఎన్‌టిఆర్ నగర్‌కు చెందిన చంద్రితది అని సదరు చంద్రితను నా కుమారుడు చంద్రశేఖర్ తీసుకెళ్ళి హింసించి చంపివేశాడని కొంత మంది తెలుగుదేశం నాయకులు నానా గందరగోళం చేసి ఊరేగింపులు చేసి మమ్ముల్ని భయాందోళన గురి చేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు దిక్కులే నందువల్ల వారికి భయపడి చుట్టుపక్కలా నాకుమారుడి కోసం వెతుకుతున్నాను.ఈ క్రమంలో గతనెల 27 ఉదయం సుమారు 9గంటలకు మా గ్రామంలోని మా ఇంటివద్ద తాను తన భార్య జి.,ధనమ్మ ఉండగా కామేష్‌యాదవ్, మరో ఇద్దరు మా ఇంటికి వచ్చి తెలుగుదేశం పార్టీకి తీసుకురండి అని బలవంతంగా మా యింటి వద్ద నుంచి తనను పిలిపించుకొని శ్రీకాళహస్తి అంబేద్కర్ విగ్రహం వద్దకు తీసుకొచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను ఇంటి నుంచి తీసుకొచ్చినవారిలో మరో ఇద్దరు చెంచయ్య నాయుడు, కృష్ణయాదవ్‌లని తెలిసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్కడ అప్పటికే చంద్రిత వాళ్ళ అమ్మా నాన్నా మరి కొంత మంది అక్కడ ఉన్నారని వారందరూ కలసి నా కుమారుడుచంద్రశేఖర్ ఎక్కడ అని ఎలా ఒక మైనర్‌బాలికను క్రూరంగా రేప్ చేసి చంపేస్తాడని బెదిరించినట్లు పేర్కొన్నారు. అక్కడ అందరూ కలసి తనను చేతులతో కొట్టి కాళ్ళతో తన్ని ముఖంపై ఎంగిలిల ఊసి నానాహింసపెట్టారు. మాదిగ నా కొడకా,నీకొడుక్కి గొల్లవాళ్ళ అమ్మాయి కావాలా? అని తిడుతూ నిన్ను,నీ కొడుకును చంపేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను చిత్ర హింసలు పెట్టారు. హింసించిన వారిలో దేశంకు చెందినదశరధాచ్చారి, చక్రాల ఉష, మునిరాజా నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి, ధనంజయులునాయుడు, ఢిల్లిబాబు, ఉమేష్, హరిబాబు, బాలాజిలు ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఆయన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నెంబర్ 151/2022 లో ఐసిసి సెక్షన్లు 362,341,323,355,506,ఆర్‌డడబ్ల్యు, 34,ఎస్‌సి/ఎస్‌టి (31,32) ల మేరకు కేసు నమోదు చేసారు. రూరల్ సిఐ కృష్ణమోహన్ విచారణాధికారిగా ఉన్నారు.ఈకేసుకు సంబంధించిన వివరణను పోలీసులు చెప్పటానికి విముఖత వ్యక్తం చేసారు.అలాగే గత నెల 27న అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేసిన సంఘటనలో అమ్మాయి తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేసారు.అలాగే శ్రీకాళహస్తి అర్బన్ పోలీసుస్టేషన్లోలోకి దూరి నినాదాలు చేసినందుకు మరో కేసు నమోదు అయ్యింది.దాంతో ముందస్తు బెయిల్ కోసం దేశం నాయకత్వం ప్రయత్నిస్తుంది.

మత్స్యశాఖ జెడిని కలిసిన జాలర్లు

తడ, నవంబర్ 4 ప్రభాతవార్త: తడ మండలంలోని పులికాట్ జాలర్ల సమస్యలను పరిష్కరిస్తానని తిరుపతి జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస నాయక్ అన్నారు. మండలం పరిషత్ కార్యాలయంలో జెడిని పులికాట్ జాలర్ల గ్రామ కమిటీల సభ్యులు కలిసి సమస్యలు విన్నవించారు. గుర్తింపు కార్డులు ఇవ్వలేదని, కార్డులు వుంటే ఫించన్ వస్తుందన్నారు. దీనికి స్పందించిన జెడి తహశీల్దార్ కార్యాలంలో కుల ధృవీకరణ పత్రం తీసుకుని అందిస్తు తాము పరిశీలించి ఫించన్ వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తడ సర్పంచ్ కె.ఆర్ముగం, ఏఐఎఫ్ రఘుబాబు, ఎఫ్‌సిఎస్‌అధ్యక్షులు పాల్గొన్నారు.

తుఫానుతో నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటాం

వాకాడు, నవంబర్ 4, ప్రభాతవార్త : బంగాళాఖాత సముద్రంలో తరచుగా అల్ప పీడనాలు ఏర్పడడం వలన ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకునేందుకు ఆయా ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న వాకాడు స్వర్ణముఖి బ్యారేజీ కం బ్రిడ్జిని పరిశీలించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. అనంతరం మండలంలోని ముంపుకు గురైన బాలిరెడ్డి పాలెం, గంగన్న పాలెం పొర్లుకట్టలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది నవంబర్, డిసెంబర్ బంగాళాఖాతం సముద్రంలో అరసుగా అల్పపీడనాలు ద్వారా తుఫాను సంభవించి భారీ వర్షాలు వరదలు రావడం ఆనవాయితీగా మారింది. ఆయన వెంట వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ, ఏపిఎం చైర్ పర్సన్ నాగభూషణమ్మ, సర్పంచి బండి వెంకట రత్నమ్మ, ఎంపిడిఓ గోపినాథ్, ఇన్చార్జి తహశీల్దార్ సారంగపాణి, శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌కు గురై వాలంటీర్ మృతి!

వెదురుకుప్పం, అక్టోబర్ 4 ప్రభాతవార్త :

విద్యుత్ షాక్‌కు గురై వాలంటీర్ మృతి చెందిన సంఘన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని బొమ్మయ్యపల్లె సచివాలయంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న వంశీ వ్యవసాయ పొలం వద్ద మోటారు వేస్తుండగా ప్రమాదం సంభవించిన్నట్లు చెప్పారు. నాగల చవితి పూజలు చేయడంకు తల్లీ, భార్య కలిసి వ్యవసాయ పొలం వద్దకు వెళ్ళి పూజలు పూర్తిచేసుకుని చేతులు కడుకోవడంకు నీళ్ళ కోసం వ్యవసాయ పొలంలోగల మెటారు వేసే క్రమంలో ప్రమాదంకు గురై అక్కడిక్కడే సృహతప్పి పడిపోయిన్నట్లు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించే క్రమంలో వాలంటీర్ మృతి చెందిన్నట్లు చెప్పారు. వంశీకి ఆరు నెలల క్రితం వివాహం జరిగినట్లు చెప్పారు. మృతిచెందిన సమాచారం తెలిసి బొమ్మయ్యపల్లెలో విషాద చాయాలు అలుముకున్నాయి.

కుప్పం నుంచి ప్రధాన నగరాలకు బస్సులు నడపాలి

– మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్

కుప్పం, నవంబర్ 4 ప్రభాతవార్త : కుప్పం నుంచి విజయవాడ, చెన్నై, బెంగళూరు, హైదరాబాదు తదితర ప్రధాన నగరాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ కోరారు. శుక్రవారంజిల్లా ప్రజా రవాణాఅధికారి జితేంద్రనాథ్‌రెడ్డిని కలసి ఆర్టీసీ సమస్యలపైచిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అందించిన లేఖను డిపిటిఒకు అందజేశారు.కుప్పండిపో పరిధిలో నూతన బస్సులు నడపాలని అలాగేకుప్పంలోనిరుపయోగంగామారినఆర్టీసీకాంప్లెక్స్‌ను వినియో గంలే తేవాలని కోరారు. బస్ షెల్టర్లను ఆధునీకరణ చేయడంతో పాటు ప్రయాణీకులకు తగు వసతులు కల్పించడం, దూర ప్రాంతాల్లో తిరిగే బస్సుల్లో టివిల ఏర్పాటు, ఆర్టీసీ స్థలాల్లో ఆక్రమణలు తొలగిం చాలనికోరారు.దీనిపైస్పందించిన డిపిటిఒ త్వరలోనే సమస్యల పరిష్కారంకు హామీ ఇచ్చినటుల తెలిపారు.

కుప్పంలో తెదేపా గెలిస్తే రాజకీయాలనుంచి తప్పుకుంటా

– ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్ – చంద్రబాబు నైతికంగా ఓడారు

కుప్పం, నవంబర్ 4 ప్రభాతవార్త : కుప్పంలో ఇకపై తెలుగుదేశం పార్టీ గెలిస్తే తాను రాజకీయా లనుంచి తప్పుకుంటానని ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్ పేర్కొన్నా రు. శుక్రవారం ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వా మి, కౌన్సిలర్ రంగయ్యతో కలసి మాట్లాడారు. గతంలో తాను తెదేపాలో పనిచేశానని అయితే తగిన గుర్తింపు ఉండేది కాదన్నారు. నేడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, దివంగత చంద్రమౌళి ఆశీస్సులతో తనకు పదవి కేటాయించారన్నారు. కుప్పంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నైతికంగా ఓడారని ఇకపై కుప్పంలో గెలవడం కల అన్నారు. తెదేపా నేతలు పనికిరాని విషయాలపై హల్‌చల్ చేయడం దారుణమన్నారు. కుప్పం మున్సిపల్ సమావేశంలో తమ కుటుంబ సభ్యులు మాట్లాడిన మాటలను వక్రీకరించార న్నారు. ఓటుకు నోటు విషయంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మాటలు గురువింద గింజ సామెతను గుర్తుకు తెస్తాయన్నారు. గతంలో కుప్పం మాజీ సర్పంచ్ డా॥ వెంకటేష్ 5కోట్లు తినేశాడని తెదేపా నేతలే ధర్నా చేశారని గుర్తు చేశారు.మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి మాట్లాడుతూ కుప్పంలో తమ ప్రాణం ఉండేంత వరకు వైకాపాలోనే కొనసాగుతామని, ప్రజల కోసమే పనిచేస్తామన్నారు. కౌన్సిలర్ రంగయ్య మాట్లాడుతూ తాను ఎలాంటి దౌర్జన్యాలు దుర్మార్గాలకు పాల్పడలేదని తాను కాంట్రాక్టరు కాదని తన మాటలకు కొందరు పెడార్థాలు తీశారని ఇది తగదన్నారు.

అచ్చెన్నాయుడును కలసిన తెలుగు తమ్ముళ్లు

కుప్పంరూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త :

కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నేతలు అమరావతిలో రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు కె. అచ్చెన్నా యుడును కలిశారు. కార్యక్రమంలో కుప్పం పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, రాష్ట్ర నేతలు గనిఉల్లా, నబీ, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణం ఖాళీచేయించడం దారుణం : పిఎస్ మునిరత్నం

కుప్పంరూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త :

కుప్పం కొత్తపేటలో షాపింగ్ కాంప్లెక్స్ గదికి సంబంధించి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దళిత మహిళ అని చూడకుండా రాత్రిపూట దుకాణం గది ఖాళీ చేయించడం దారుణమని టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, చంద్రబాబు కార్యదర్శి మనోహర్ పేర్కొన్నారు. గురువారం రాత్రి తెదేపా మహిళా నేత జయమ్మకు సంబంధించిన వస్తు సామ గ్రిని మున్సిపల్ అధికారులు దుకాణం గది నుంచి బయటకు తెచ్చి పడేశారు. విషయం తెలుసుకున్న వారు కొత్తపేటకు చేరుకుని పరిశీలించారు. ఈ విషయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, నేతలు మంజునాథ్, ఆర్కుగం, కౌన్సిలర్ సోమశేఖర్, కాణిపాకం వెంకటేష్, మురుగేష్, మునెప్ప, రవి, ఆర్‌ఆర్ రవి, జయరాంనాయుడు, పిఎస్ సతీష్‌కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై డిప్యూటీ సిఎం వాఖ్యలు ఖండన

పాలసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త:

మాజీ సిఎం, జాతీయ తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుపై డిప్యుటీ సిఎం నారాయ ణస్వామి చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తున్నట్లు పాలసముద్రం మండల టిడిపి అధ్యక్షుడు రాజేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం జిడినెల్లూరు మండలం వేపంజేరి పంచాయతీలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక డిప్యుటీ సిఎం నారా చంద్రబాబుపై అనుచిత వాఖ్యలు చేశారన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి 40 సంవత్సరాల చరిత్ర కల్గిన తెలుగుదేశం ఎంతో చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో అధికార వైకాపాకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారని పేర్కొన్నారు.

కాలుష్య నియంత్రణకు కలసికట్టు కృషి : కమీషనర్

చిత్తూరు, నవంబర్ 4 ప్రభాతవార్త:

కాలుష్య నియంత్రణ, పచ్చదనం పెంపుకు కలసికట్టు కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ పిలుపు నిచ్చారు. జగనన్న హరిత నగరాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ సావిత్రమ్మ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ డాక్టర్ జె.అరుణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కాలుష్యంను కట్టడి చేయడానికి విద్యార్థులు, యువత ముందడుగు వేయాలన్నారు. వీలైన మేరకు ఎక్కువ మొక్కలు నాటి పెంచడం ద్వారా కాలుష్యంను అదుపు చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సేవా సంస్థలను భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మనోహర్, మున్సిపల్ ఎంఒ ధనలక్ష్మీ, డిఇలు, ఎఇలు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో ఏపీ రాజ్‌భవన్ జాయింట్ సెక్రటరీ

కాణిపాకం, నవంబర్ 4 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్ జాయింట్ సెక్రటరీ సూర్యప్రకాష్‌రావు శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ రాణా ప్రతాప్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్ శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం సన్నిధిలో కేంద్ర హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి

కాణిపాకం, నవంబర్ 4 ప్రభాతవార్త:

కేంద్రహోంశాఖప్రత్యేకకార్యదరి శ్రీకౌముది శుక్రవారం కాణిపాకంశ్రీవరసిద్ధివినాయకస్వామివారి ని దర్శించు కున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ రాణా ప్రతాప్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులురెడ్డి, ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్ శ్రీనివాస్, స్థానిక ఎస్సై మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఐరాలలో ఏనుగుల గుంపు హల్‌చల్ –చెరకు పంట ధ్వంసం

ఐరాల, నవంబర్ 4 ప్రభాతవార్త:

మండలంలోని నాగంవాండ్లపల్లె గ్రామ పంచాయతీ మొరవ వడ్డిపల్లె గ్రామం వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఏనుగుల గుంపు హల్‌చల్ చేస్తూ రైతుల పంట పొలాలను ధ్వంసం చేశాయి. మండలంలోని బీరప్ప చెరువు అటవీ ప్రాంతం నుండి ఏడు ఏనుగుల గుంపు శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని నాగంవాండ్లపల్లె పరసర గ్రామాలకు చెరుకుని పంటలపై దాడులు చేశాయి. ఈమేరకు మొరవ వడ్డిపల్లెకు చెందిన కొత్తూరు వీరభద్ర అనే రైతుకు చెందిన చెరకు తోటను ధ్వంసం చేశాయి. మండలంలోకి ఏనుగుల గుంపు ప్రవేశించడంతో స్థానికులుగుర్తించివెంటనే అటవీ శాఖాధికారులకు సమాచారం అందించారు. దీనితో డీఆర్ఓ స్వప్నకుమారి ఆధ్వర్యంలో ఎలిఫెంట్ ట్రాకర్స్ శుక్రవారం ఉదయం మొరవ వడ్డిపల్లెకు చేరుకుని ఏనుగుల జాడను కనిపెట్టివాటినిసురక్షితఅటవీ ప్రాంతంకు తరలించారు. దీనితో స్థానికులు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే ఏనుగుల దాడిలో జరిగిన పంట నష్టంపై నివేదికలు సిద్ధం చేశారు. ఇదిలా వుండగా సరిగ్గా ఏడాది క్రితం మండలంలోని పలు గ్రామాల రైతుల పంట పొలాలపై ఏనుగుల దాడులు చేయడం గమనార్హం.

రెవెన్యూ సమస్యలను పరిష్కారించాలి : ఆర్డీవో

వెదురుకుప్పం, అక్టోబర్ 4 ప్రభాతవార్త :

రెవెన్యూ సమస్యలను పరిష్కారిం చాలని చిత్తూరు ఆర్డీవో రేణుక సచివాలయ ఉద్యోగులను ఆదేశిం చారు. మండల కేంద్రంలోని సచివాలయంను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కారం చూపాల న్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిల్పా, తహశీల్దార్ పుల్లా రెడ్డి, పంచాయితీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ముందస్తు క్యాన్సర్ నిర్ధారణతో నివారణ సులభం:ఎమ్మెల్యే

పలమనేరు,నవంబర్ 4 ప్రభాతవార్త:

ముందస్తు క్యాన్సర్ నిర్ధారణతో నివారణ సులభదాయకమని ఎమ్మెల్యే డా.వెంకటేగౌడ్ తెలిపారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం యోగివేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా ట్రస్ట్, శ్రీవెంటేశ్వర క్యాన్సర్ ఇన్సిటూట్ వారి సహకారంతో ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ నిర్ధారణ యంత్రంతో క్యాన్సర్ నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలలో క్యాన్సర్ ఉందో లేదో అన్న అనుమానాలు అధికంగా ఉన్నాయని అటువంటి వారు ఇలా ముందస్తు క్యాన్సర్ పరీక్షలు చేసుకోవడం ద్వారా ఆ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నియత్రించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు,వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం

– జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్

చిత్తూరు, నవంబర్ 4 ప్రభాతవార్త:

ప్రకాశం–నెల్లూరు–చిత్తూరు శాసనమండలి పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా పట్టభద్రులు, ఉపాధ్యాయులకు అవకాశం వుందన్నారు. ఓటరుగా నమోదు కావడం కోసం పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆన్‌లైన్ లేదా నేరుగా దరఖాస్తు చేసుకొని ఓటరుగా నమోదు కావచ్చునన్నారు. ఓటు హక్కు చాలా విలువైనదని అవకాశం వున్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

జడ్పీ ఛైర్మన్‌ను కలిసిన డిఇఓ విజయేంద్రరావు

చిత్తూరు, నవంబర్ 4 ప్రభాతవార్త:

డిఇఓగా బాధ్యతలు స్వీకరించిన విజయేంద్ర రావు శుక్రవారంజడ్పీఛైర్మన్ ఛాంబర్‌లో జడ్పీ ఛైర్మన్ గోవిం దప్ప శ్రీనివాసులు సుమర్యాద పూర్వకంగాకలిశారు. ఈ సంద ర్భంగా డిఇఓ విజయేంద్రరావు జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులుకుపూలబోకేఇచ్చిశాలువతో సన్మానించారు. జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఆర్ పురం జడ్పీటిసీ ప్రసాద్‌రెడ్డి,సాతంబాకం ఎంపిటిసీ యశోదా, డిఇఓ కార్యాలయ, జడ్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వినూత్నంగా ఎస్ఐ సమస్యల పరిష్కారం

పూతలపట్టు, నవంబర్ 4 ప్రభాతవార్త:

పూతలపట్టు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న హరిప్రసాద్ వినూత్నంగా సమస్యలను పరిష్కరించి మన్ననలు పొందుతున్నారు. ఇది వరకు స్టేషన్‌లో విధులు నిర్వర్తించిన ఎస్ఐలు ఎవరైనా ఫిర్యాదు తీసుకొని స్టేషన్‌కు వస్తే కానిస్టేబుల్‌ను సంఘటనా స్థలంకు పంపి సమస్యను పరిష్కరించేవారు. అయితే ఎస్ఐ హరిప్రసాద్ సమస్యపై ఎవరైనా స్టేషన్‌కు వస్తే వారితో పాటు నేరుగా క్షేత్ర స్థాయికి వెళ్ళి అక్కడి పరిస్థితులను పరిశీలించి సమస్యలను క్లియర్ చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇలా సమస్య వున్నచోటికే ఎస్ఐ నేరుగా వెళ్ళి ఇరు వర్గాలతో చర్చించి సమస్యలను క్లియర్ చేస్తుండటంతో ప్రజలు ఇలాంటి ఎస్ఐ మండలానికి రావడం సంతోషమని పేర్కొంటున్నారు.

సివిల్ వివాదాలకు సిఐడి పోలీసులకు సంబంధం ఏమిటి!

పూతలపట్టు, నవంబర్ 4 ప్రభాతవార్త:

సివిల్ వివాదాలకు సిఐడి పోలీసులకు సంబంధం ఏమిటని రాష్ట్ర తెలుగుదేశం ఎస్సీసెల్ కార్యదర్శి అన గల్లు మునిరత్నం నిలదీశారు. పూతలపట్టులో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రిఅయ్యన్నపాత్రుడినిసిఐడిపోలీసులుఅరెస్టుచేయడంధారుణమన్నారు.సివిల్‌వివాదాలను ఎవరైనాకోర్టు లకువెళ్ళి పరిష్కరించుకొంటారనిదీనిపెపోలీసులుఆయననుఅరెస్టుచేయడం అన్యాయమన్నా రు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నేతలపై కక్షపూరిత కేసులు నమోదు చేయడం మానుకోవాలని కోరారు.

యుగంధర్‌ను అరెస్టు చేయడం దారుణం

పాలసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త:

జిడినెల్లూరు నియోజకవర్గ జనసేన కో–ఆర్డినేటర్ యుగంధర్ పొన్నాను పోలీసులు అరెస్టు చేయడం దారుణమని పాలసముద్రం మండల జనసేన సీనియర్ నాయకులు రాజారత్నం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ నేతలపై అక్రమ కేసులు పెడితే న్యాయస్థానంలో తేల్చుకొంటామన్నారు. జనసేన కో–ఆర్డినేటర్ డాక్టర్ యుగంధర్ పొన్నాకు పోలీసులు 41 నోటీసులు ఇచ్చి అరెస్టు చేయడం దారుణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు లతీస్, నాయకులు బుర్రా వెంకటేష్, జనసైనికులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం...రోడ్డుపైనే వర్షపు నీరు

కోట, నవంబర్ 4 ప్రభాతవార్త :

ఆర్‌అండ్‌బీ నిర్లక్ష్యం కారణంగా కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంటు రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తోంది. కోట క్రాస్‌రోడ్డులోని సిమెంటు రోడ్డును లక్షల రూపాయలు నిర్మించారు. అయితే రోడ్డు ఎత్తు లేకపోవడం వల్ల దిగువ భాగంలో వర్షపు నిలిచిపోతోంది. సమీప దుకాణదారులు తమ దుకాణాల్లోకి నీరు రాకుండా మట్టిని ఎత్తుగా పోసేశారు. దీంతో ఆ వర్షపు నీరంతా రోజుల తరబడి రోడ్డుపైనే నిలిచిపోవడంతో ఈ రోడ్డు కాస్తా పదిరోజులైనా ఉంటుందా అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గూడూరు–దుగరాజపట్నం రోడ్డును గత ఏడాది రూ.17 కోట్ల వ్యయంతో పూర్తి చేశారు. అధికారులు రోడ్డు పక్కన డ్రైనేజి నిర్మించకపోవడంతో రోడ్డు దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది.

కోట రోడ్లు అధ్వాన్నం

కోట, నవంబర్ 4 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కోటలో ఆర్‌అండ్‌బీ రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకే గుంటలు మిట్టలుగారోడ్లు తయారయ్యా యి. దీంతో ఆగుంటల్లోవర్షపునీరుచేరడంతో వాహనచో దకులు గుంటల్లో పడుతూ ఇబ్బందులు ప డుతున్నారు.అధికారులుశాశ్వతమైన రోడ్లు మరమ్మతులు చేపట్ట కుండా తాత్కాలి కంగా ప్యాచ్ వర్కులతో కాలం గడుపుతు న్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు ఇకనైనా రోడ్డును బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ఉచ్చులకు బలవుతున్న మూగ జీవాలు – పాడి రైతులు గగ్గోలు

ఓజిలి, నవంబరు 4 ప్రభాతవార్త:

రైతులు పొలాల్లో సాగు చేసిన నిమ్మ, మిరప, వరి ఇతర పంటలను పాడు చేస్తున్నాయని కొందరు బడా భూ స్వాములు పొలాలు, తోటలు చుట్టూ ఉచ్చులు వేసి వదిలేసి ఉండడంతో రాత్రి వేళలో మూగ జీవాలు అటు వైపుగా వెళ్లి ఉచ్చుల్లో చిక్కుకుని విలవిలాడుతూ ప్రాణాలు విడుస్తున్నాయి. కొన్ని తోటలకు చుట్టూ పెన్సింగ్ ఉన్న వారు కూడా కక్షతో ఉచ్చులు వేయడం వల్ల పగలు కూడా మేత కోసం వెళ్లిన మూగ జీవాలు ఉచ్చులో చిక్కుకుని ప్రాణాలు విడిచిన సంఘటన ఎన్నో ఉన్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో కొందరు అడవి పందుల కోసం ఉచ్చులు వేసి వదిలేశారు. అటు వైపుగా వెళ్లిన మూగజీవాలు ఉచ్చుల్లో పడి మరణిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలు విలువ చేసే ఎద్దులు, ఆవులు, గేదెలు ఇలా ఉచ్చుల్లో చిక్కుకుని చనిపోవడంపై రైతులు చిన్ననాటి నుంచి వాటిని పెంచి పెద్దచేసి ఇలా ఉచ్చుల రూపంలో బలవుతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడూ లేని విధంగా అడవి పందులు వేసిన ఉచ్చుల్లో పలు గ్రామాల్లో మూగ జీవాలు ఉచ్చుల్లో చిక్కుకుని మరణించిన సందర్భాలు ఎన్నో సంఘటనలు జరిగి ఉన్నాయి. ఉచ్చులు తీసేయమని లేకపోతే మూగ జీవాలు మేతల కోసం ఉచ్చుల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోతే తమ కుటుంబాలకు జీవనాధారం పాడి పశువులు లేకపోతే కుటుంబాలు జరగడం కష్టమని అప్పుల పాలు అవుతామని వేడుకుంటున్నారు. ఇప్పటికైనఆ కొందరు భూ స్వాములు ఉచ్చులు వేయడం మానేసి తోటల చుట్టూ ముళ్ళకంచెను వేసుకోవాలని రైతులు కోరుతున్నారు.

చంద్రబాబుపై రాళ్ళు విసిరిన వారిన వెంటనే అరెస్ట్ చేయాలి.

–జాతీయ రహదారిపై దర్నా రాస్తారాకో.

శాంతిపురం నవంబర్ 4 ప్రభాతవార్త :

చంద్రబాబు నాయుడుపై రాళ్ళు విసిన వారినని వెంటనే అరెస్టు చేయాలని తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కుప్పం–పలమనేరు జాతీయ రహదారిలో దర్నా రాస్తారాకో నిర్వహించారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాధ నాయుడు మాట్లాడుతూ నందిగామలో డిడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రోడ్డు షో న్విహిస్తుండగా రాళ్ళు వేయడం దారుణమన్నారు.చంద్రబాబుకు జెడ్ క్యాటగిరి ఉన్నా వైకాపా నేతలు ఇలా దిగజారుడు పనులు చేయడం సమంజసం కాదన్నారు.ఈ కార్యక్రమంలో నేతలు ఎల్.జయరామిరెడ్డి, నాగరాజు, రమేష్, గోవిందరాజులు,రాజు,నాగరాజు,రాజేంద్ర,ఆంజనేయ రెడ్డి, ఆనంద్, అనుసూయ,చంద్రకళ,సుగునమ్మ తో పాటు పలువురు పాల్గొన్నారు.

బ్యాంకులల్లో రైతులకు అందని రుణాలు

- విత్తనాలు కొనుగోలులో రైతులు తీవ్ర ఇబ్బందులు
- పూర్తి స్థాయిలో రైతులకు అందని రైతు భరోసా
- కానరాని ప్రత్యామ్నా ఏర్పాటు -అయోమయంలో అన్నదాతలు
- ప్రేక్షక పాత్రలో పాలకులు అధికారులు-వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు

వెంకటగిరి రూరల్ నవంబర్ 4 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా మరియుశ్రీపోట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో రైతులు వరి సాగు కు సిద్ధం అవుతున్న తరుణంలో విత్తనాలు, పురుగు మందులు,ఎరువులు కొనుగోలు చేయటానికి అన్నదాతలు బ్యాంకుల ల్లో రుణాలు అడుగుతన్న ఎలాంటి రుణాలు ఇవ్వక పోవడ తో రైతు లు పరిస్థితి దిక్కు తోచని స్థితిలో ఆయోమయంలో ఉన్నారు. రాష్ట్రా ప్రభుత్వం రైతు భరోసా కోంత మోతాదు నగదు అందించిన అది రైతులందరికి సక్రమంగా అందక పోవడంతో వ్యవసాయం సాగు ఏలా చెయ్యలో తెలియక తిక మక పడిపోతున్నారు.ప్రస్తుతం జిల్లా లొని రైతులు నవంబర్ సీజన్ వరి సాగు చేసేందుకు సిద్ధంగా ఉన్న పరిస్థితులు అందుకు అనుకూలించక పోవడంతో సాగు కష్ట తరంగా మారింది. అన్నదాతలు తమ గోడు ఎవ్వరికి చెప్పుకోవాలో ఆర్థం కాక అటు పాలకులు పట్టించుకోక పోవడం అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించడంతో రైతులును అదుకోనే దిక్కెవరు అన్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోందరు అన్నదాతలు వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్ళి అధిక వడ్డీలకు నగదు తీసుకోని వ్యవసాయం సాగు చేసుకోనే దుస్థితి నెలకొని ఉందని రైతులు వాపోతన్నారు.అందరికి అన్నం పెట్టే అన్నదాతకు అప్పు పుట్టడమే పెద్ద గగనం ఆవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారు లు,పాలకులు చొరవ తీసుకోని అన్నదాతలను అదుకోనేవిధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరతున్నారు.

జిల్లా స్థాయి బాలికల రెజ్లింగ్ పోటీలకు ఎంపికలు

నాయుడుపేట, నవంబరు 4 ప్రభాతవార్త:

నాయుడుపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి బాల బాలికల రెజ్లింగ్ అండర్–19 పోటీలకు శుక్రవారం ఎంపికలు జరిగాయి. స్కూలు గేమ్ సెక్రటరీ వేణుగోపాల్‌రెడ్డి, పీఈటీ డి.రమణయ్య, రెజ్లింగ్ కోచ్ ఉదయకుమార్, పీడీ డి.శిరీష్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజయ్ తదితరులు ఈ ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీలను న్యాయవాది పసల గంగాప్రసాద్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు.

రోడ్లు బాగుచేయండి సారూ..

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని తొండమాన్‌పురం గ్రామానికి వెళ్ళేరోడ్డు దుస్థితికి చేరుకుంది. ఇటీవల వారం రోజుల పాటు కురిసిన వర్షానికి రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ఈమార్గంలో వెళ్ళేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో గుంతలు కనిపించక ద్విచక్రవాహనదారులు ప్రమాదాలబారిన సంఘటనలు ఉన్నాయి. అంతేకాకుండా గ్రామాల్లో రోడ్లు అద్వాన్నంగా మారాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రోడ్లన

తిరుపతి డివిజన్

భూసేకరణపై ప్రజాభిప్రాయసేకరణ

తొట్టంబేడు, నవంబర్ 4 ప్రభాతవార్త :

ప్రభుత్వం రోడ్లు మరియు భవనాలశాఖ సారధ్యంలో రోడ్లు విస్తరణ, అభివృద్ధికి శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఈనేపథ్యంలో విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు(ఎడిబి) ఆర్థికసాయంతో నెలబల్లి-రౌతుసూరమాల మీదుగా, శ్రీకాళహస్తి-ఏర్పేడు నుంచి పల్లమాల వరకు 9.5కి.మీ పొడవున 22.5మీటర్లు వెడల్పుగా ఒకవైపు, రెండువైపులా 45మీటర్లు వెడల్పుతో నాలుగులైన్ల రోడ్డును విస్తరించేందుకు శ్రీకారం చుట్టారు. దీంతో శుక్రవారం తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయంలో ఎపిఐఐసి స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ ఎం.శ్రీనివాసులు మండల తహశీల్దార్ సుధీర్‌రెడ్డిలతో కలసి భూములు, ఇండ్లు రోడ్లునిర్మాణంలో భాగంగా కోల్పోయేవారితో ప్రజాభిప్రాయసేకరణ కర్యాక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎపిఐఐసి స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నుంచి పల్లమాల వరకు 9.5కి.మీ రోడ్లు పొయ్య, గుమ్మడిగుంట, గౌడమాల గ్రామాల్లోను బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని కొత్తపాళెం, పల్లమాల గ్రామాల్లో నివాసం ఉంటున్న ప్రజల ఇంటినివాసాలు, నష్టపోయే కుటుంబాలను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకుని సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. భూసేకరణ అభిప్రాయసేకరణలో రైజెస్ ఎన్జీవో బృంద సోషల్ నివుణుడు పి.దేవరాజులు, సిబ్బంది బి.మునిరామయ్య, వై.నాగార్జున, ఎం.రత్నయ్య, మరియు పొయ్య, గుమ్మిడిగుంట, గౌడమాలకు చెందిన భూనిర్వాసితులు, రైతులు పాల్గొన్నారు.

నేటి దళితుల ఆత్మీయ సదస్సుకు రండి

-డిప్యూటీ సిఎం నారాయణస్వామికి దళిత నేతల ఆహ్వానం

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 4 ప్రభాతవార్త:

నేడు సాయంత్రం 5 గంటలకు స్థానిక ఎస్వీ యూనివర్సిటీ శ్రీనివాస ఆడిటోరియం నందు జరిగే దళితుల ఆత్మీయ సదస్సుకు తప్పక హాజరవ్వాలని జిల్లా మంత్రి,డిప్యూటీ సిఎం నారాయణస్వామిని దళిత నేత,క్రిస్టియన్ జేఏసి చైర్మన్ డా॥యలమంచిలి ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు.శుక్రవారం డిప్యూటీ సిఎంనుదళిత నేతలు ఎస్వీయూ పాలకమండలి సభ్యుడు మల్లారపు మధు,ఎంవిఎస్.మణిలతో కలిసి పుష్పగుచ్చమిచ్చి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి సదస్సుకు రావాలని ఆహ్వానించారు. దీనికి స్పందించిన డిప్యూటీ సిఎం కార్యక్రమం చాలా ముఖ్యమైనది కాబట్టి తప్పక హాజరవుతానని మాటిచ్చారు.అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ మద్యాహ్నం 3 గంటలకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి ఊరేగింపుగా శ్రీనివాస ఆడిటోరియం చేరుకుంటామన్నారు.ఈ సదస్సుకు మూడు జిల్లాల దళితులు, కార్పొరేటర్లు, ఎంపిటిసి, జడ్‌పిటిసిలు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అవ్వా పెన్షన్ వస్తోందా! : మంత్రి రోజా

నగరి, నవంబరు 4 ప్రభాతవార్త :

అవ్వా పెన్షన్ వస్తోందా అంటూ వయో వృద్ధులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా ఆప్యాయంగా పలకరించారు. మండలంలోని మిట్టపాలెం సచివాలయ పరిధిలో శుక్రవారం ఆమె గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ తిరుగుతూ పెన్షన్ వస్తోందా, సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ అందరినీ అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలను వివరించే బుక్‌లెట్‌లను వారికి అందించారు. బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్లలో 98 శాతం హామీలు నెరవేర్చిందన్నారు. చంద్రబాబు హయాంలో 45 పేజీల మేనిఫెస్టోను ప్రకటించి అందులో దేన్నీ అమలు చేయకపోగా మేనిఫెస్టోను కనిపించకుండా చేశారని విమర్శించారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భార్గవి, వైస్ ఎంపిపి కన్నియప్ప, తహశీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఒ చంద్రమౌళి, సర్పంచ్ పరంధామన్, నాయకులు భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, వినోద్, పయణి, నాగవేలురెడ్డి, సోమసుందరం, ధనపాలు, ఇమ్రాన్ ఖాన్, గోవర్ధన్, జయకృష్ణ, చంద్రారెడ్డి, దామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

రామాయణంపై అవగాహనకే సదస్సులు

-విద్యాస్వరూపానందగిరి స్వామి

శ్రీకాళహస్తి,నవంబర్ 4 ప్రభాతవార్త :

రోజు రోజుకు మన సంప్రదాయాలు, సంస్కృతి,జీవన విధానం, ఆధ్యాత్మిక చింతన కనుమరుగౌతుందని మన గ్రంధాల కు సంబంధించి భావి తరాలకు అవగాహన కల్పించుటకే రామాయణంపై ప్రతి నెల సదస్సులు నిర్వహిస్తున్నామని శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి అన్నారు. ప్రతి నెల రామాయణ సదస్సుల్లో భాగంగా శుక్రవారం ముత్యాలమ్మ కళ్యాణమండపంలో 'ఆరణ్యకాండం' ప్రవచనాలు ప్రారంభించారు.ఈ నెల 11 వరకు ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి ప్రవచనాలుప్రారంభమౌతుందని వివరించారు. రామాయణం మానవ మనుగడకు దిక్సూచి అన్నారు. సదస్సులు నిర్వహణకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎంతో సహకరిస్తున్నారని వివరించారు.అరణ్యకాండపై ప్రవచనాలను సర్వాత్మానంద గిరి స్వామి వివరిస్తారని విద్యాస్వరూపానందగిరి స్వామి వివరించారు. మనం ఇక్కడ వినే అంశాల అచరణకు ప్రయత్నించాలని స్వామి పిలుపు నిచ్చారు.

తిరుపతి వాసులు రూ.లక్ష విరాళం:

శ్రీకాళహస్తి,నవంబర్ 4 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న వివిద సేవల్లో నిత్యాన్నప్రసాదానికి విశేష స్పందన వస్తుంది.రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ,తమిళనాడు, కర్నాటకల నుంచి భక్తులు విశేష సంఖ్యలో విరాళాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి కెటి రోడ్డుకు చెందిన వెంకటసుబ్రమణ్యం కుటుంబసభ్యులతో శుక్రవారం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.తరువాత వారు పిఆర్‌ఓ కార్యాలయంలో తాము విరాళం ఇవ్వనున్నట్లు వివరించారు.ఇక్కడి సేవలను పరిశీలించిన వారు గోసంరక్షణకు రూ.50వేలు అలాగే నిత్యాన్న ప్రసాదానికి మరో రూ.50వేలు విరాళం అందించారు.వారికి ఆలయం తరఫున ఎపిఆర్‌ఓ శ్రీనాథ్ స్వామి అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేకదర్శనం, వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందించారు.

రాజేష్‌కు పిహెచ్‌డి ప్రదానం

నగరి, నవంబరు 4 ప్రభాతవార్త :

స్థానిక పిసిఎన్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న బొడుగు రాజేష్‌కు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పిహెచ్‌డి ప్రదానం చేసింది. యూనివర్శిటీ నిర్వహణ, అధ్యయనాల విభాగం విశ్రాంత ఆచార్యులు సుధీర్ పర్యవేక్షణలో స్వయం సహాయక బృందంపై సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ ప్రభావం అనే అంశంపై పరిశోధన గ్రంధాన్ని సమర్పించినందుకు ఆయనకు పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేసినట్టు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటాచలపతితెలిపారు.పిహెచ్‌డిపొందినరాజేష్‌నుప్రిన్సిపాల్,అధ్యాపకులు,విద్యార్థులు అభినందించారు.

నేడు డయల్ యువర్ "టిటిడి ఇఓ"

తిరుమల,నవంబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:

భక్తులు తమ సూచనలు,సలహాలు తెలిపేందుకు నేడు శనివారం ఉదయం తిరుమలలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం జరగనుంది. ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్‌కు ఫోన్ చేసి టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

ట్రాఫిక్ ఇబ్బందులకు మాస్టర్ ప్లాన్ రోడ్లతోనే చెక్ : కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 4, ప్రభాతవార్త :

తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోతాయని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు పనుల పురోగతిని శుక్రవారం ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువయ్యాయన్నారు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి మాస్టర్ ప్లాన్ రోడ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ సునీత, ఏసిపి బాల సుబ్రమణ్యం, సర్వేయర్లు దేవేంద్ర, మురళీకృష్ణ, ప్లానింగ్, అమెనిటీ సెక్రటరీలు ఉన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 4, ప్రభాతవార్త :

అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వర్తింప చేయడం కోసమే నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగర పాలకసంస్థ పరిధిలోని 31వ డివిజన్ 37వ డివిజన్ బొమ్మ గుంట,పట్నాలు వీధిలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్‌డాక్టర్ శిరీష,ఉపమేయర్ ముద్రనారాయణ,డివిజన్ కార్పొరేటర్లు రేవతి, గీతా రామస్వామి వెంకటేశ్వర్లు, కల్పన, గంగమ్మ గుడి చైర్మన్ కట్టా గోపి యాదవ్, వైసిపి నాయకులు దొడ్డ రెడ్డి సిద్దారెడ్డి, బొమ్మగుంట రవి, దాము, రవి రాయల్, యాదవ్ కృష్ణ, బాలసుబ్రమణ్యం, నగర పాలక అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు.

ఎన్ఎంయులో శ్రీకాళహస్తి సిబ్బందికి చోటు

శ్రీకాళహస్తి, నవంబర్ 4 ప్రభాతవార్త :

ఏపిపిడీ నేషనల్ మజ్దూర్ ఎన్ఎంయు అసోసియేషన్ జిల్లా కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా పెరుమాల్, జిల్లా కార్యదర్శి సురేంద్రబాబు, శ్రీకాళహస్తిడిపోకు చెందిన వైడి.కుమార్ చీఫ్ అడ్వైజర్‌గా, వైస్‌ప్రెసిడెంట్‌గా జె.గుణశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.చిరంజీవి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా డిపిటిఒ చెంగల్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి సత్కరించారు. డిపో అభివృద్ధికి కార్మికులు పూర్తి సహకారం అందిస్తామన్నారు.

ప్రోత్సహిస్తే విద్యార్థులు బాగా రాణిస్తారు

రేణిగుంట, నవంబరు 4 ప్రభాతవార్త:

విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య సలహా దారు పేరం రాధిక కిరణ్ అన్నారు.రేణిగుంట మండలం గుత్తివారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య సలహాదారు రాధిక కిరణ్ 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు శుక్రవారం నగదు పురస్కారాలు అందజేశారు. అందులో భాగంగా ఇప్పటి వరకు తరచుగా విద్యార్థులకు ఉచితంగా ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ ప్రధాన కార్యదర్శి మర్దాల రవిబాబు సమక్షంలో విద్యా సామగ్రి అందజేస్తున్నామన్నారు. ఈ సేవ నిరంతరం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్దాల రవిబాబు, విద్యా కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యంరెడ్డి, సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ ఉమా గణేష్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాంబ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజ స్థాపనలో యువత

చంద్రగిరి, నవంబర్ 4 ప్రభాతవార్త:

అవినీతి రహిత భారత్ ఏర్పాటులో నేటితరం యువత చర్యలు కీలకమని ఏసిబి అధనపు ఎస్‌పి దేవప్రసాద్ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శుక్రవారం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా అవినీతి రహిత మెరుగైన సమాజ స్థాపనలో విద్యార్థుల పాత్రపై ఆయన అవగాహన కల్పిస్తూ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరిచుకుని ప్రతి ఏటా అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించుకుం టున్నట్లు తెలిపారు. అవినీతి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం 14400 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రేంజ్ ఎసిబి డిఎస్‌పి జనార్ధన్ నాయుడు, ఇన్‌స్పెక్టర్లు ప్రతాప్ రెడ్డి, తమీమ్ అహ్మద్, నాగేంద్ర, ఈశ్వర్, సునీల్‌కుమార్, వెంకట నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ రాజనాల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిప్యుటేషన్ రద్దు చేసి బకాయి వేతనాలు ఇప్పించాలి

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 4 ప్రభాతవార్త:

సచివాలయ ఉద్యోగులను ఇతర శాఖలకు డిప్యుటేషన్ చేయడం వలన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పరచిన సచివాలయ వ్యవస్థ నిర్వీర్యం అవుతుంది కాబట్టి దానిని రద్దు చేయాలని,అలాగే టార్గెట్ పూర్తి చేయని కారణంగా నిలుపుదల చేసిన ఒక్కరోజు వేతనాన్ని ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డిని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు తోటకూర కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం ఈ మేరకు కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్ నందు కలిసి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ సుమారు 400 మంది వార్డు సచివాలయ ఉద్యోగులకు గత ఆగస్టు నెలలో సర్వేసులు టార్గెట్ పూర్తి చేయని కారణంగా ఒక్కరోజు జీతం నిలుపుదల గురించి అధికారులను పలుమార్లు కలిసి విన్నవించినా ఇంతవరకు తమ ఖాతాల్లో జీతాలు జమకాలేదని వాపోయారు.దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ డిప్యుటేషన్‌ను వెంటనే రద్దు చేసి,నిలుపుదల చేసిన జీతాన్ని ఉద్యోగులకు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

నేటి నుండి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు

తిరుపతి ప్రెస్‌క్లబ్, నవంబర్ 4 ప్రభాతవార్త:

నేటి నుండి 9వ తేదీ వరకు స్థానిక జీవకోనలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నందు 5 రోజుల పాటు బ్రహ్మంగారి 414వ జయంతి వేడుకలు,అలాగే ఆలయ 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త రాచగుండ్ల చంద్రశేఖర్ విశ్వకర్మ తెలిపారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణ కటాక్షాలను పొందాలని ఆలయ కోరారు.

టిడిపి నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలి:రుద్రకోటి

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 4 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తి పట్టణంలో టిడిపికి చెందిన 14 మంది నాయకులపై అక్రమంగా పెట్టిన ఎస్సీ,ఎస్టీ కేసులను తీవ్రంగా ఖండిస్తున్నాని,తక్షణం ఆ కేసులను ఎత్తివేయాలని తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.రమాపురానికి టిడిపి నాయకులు ఎవరూ వెళ్లకపోయినా వారిపైన ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేశారంటే అది కేవలం కక్ష సాధింపు చర్యలో భాగమేనన్నారు.టిడిపికి కంచుకోటలా ఉన్న బిసి నాయకులను భయపెట్టడానికే ఇలాంటి కేసులు పెడుతున్నారని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఇలా అక్రమ కేసులు పెట్టడం అనైతికమన్నారు.తక్షణం అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి,బిసిలపై ఇలాంటి చర్యలు మానుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి: ఒకరి గాయాలు

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తికి సమీపంలోని గుంటకింద పల్లి గ్రామ సమీపంలో శుక్రవారంజరిగిన రోడ్డు ప్రమాదం సంఘటనలో ఓ విద్యార్థి మృతి చెందగా ఒకరు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. ఈ మార్గంలో ఓ లారీ ఎదురుగా ఢీకొనటంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం. రూరల్ పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తికి సుమారు 5 కిలో మీటర్ల దూరంలోని గుంటకింద పల్లి వద్ద ఏర్పేడుమండలం కుమ్మర గుంట నుంచి గణేష్(19), బాలాజి(19)లు శ్రీకాళహస్తికి వస్తున్నారు. ఇద్దరు శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నారు. ఇరువురు తమ మోటార్ సైకిల్‌పై కళాశాలకు వస్తున్నారు. మోటర్‌సైకిల్‌ను బాలాజి నడుపుతుండగా గణేష్ వెనుక కూర్చున్నారు. అయితే తమిళనాడు నుంచి లారీ ప్రవేటు కర్మాగారానికి పౌడర్‌ను తెస్తుంది. అయితే లారీ మోటార్‌సైకిల్ డీకొన్నట్లు సిఐ కృష్ణమోహన్ వివరించారు. ఈ ప్రమాదంలో మోటార్‌సైకిల్ నడుపుతున్న బాలాజి గాయాలతో బయట పడగా వెనుక కూర్చొన్న గణేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. గాయపడ్డ బాలాజి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందగా మృతి చెందిన గణేష్ మృతదేహాన్ని శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రికి తరలించికేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

భక్తుల సదుపాయాలు దృష్టి పెట్టండి : ఛైర్మన్

శ్రీకాళహస్తి,నవంబర్ 4 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి భావంతో విచ్చేయు భక్తులకు కనీస సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ఆలయాధికారులపై లేదా? అని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేసారు.శుక్రవారం ఆయన స్నాన ఘట్లాలను పరిశీలించారు.అక్కడ అపరిశుభ్రంగా మట్టిదిబ్బలు ఉన్నట్లు గుర్తించి తీవ్ర అసహనానికి గురయ్యారు.కార్తీక మాసం కావటంతో భక్తుల తాకిడి అధికంగా ఉంది.అంతేకాక ప్రస్తుత అయ్యప్పల మాలధారణసీజన్. డిసెంబర్ వరకు అయ్యప్పలు ఇక్కడ స్నానమాచరించి స్వామిని దర్శించుకొని అయ్యప్పకు పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో స్నానఘట్టాలకు సంబంధించి ఆయన స్వతహాగా పరిశీలించారు.ఈ పరిశీలనల్లో చైర్మెన్‌తో పాటు డిఇ మురళీధర్‌రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, శానిటరి విభాగానికి చెందిన కుమార్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సూపర్‌వైజర్ శ్రీకాంత్, ఉదయ్ అధికారులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఓటరు నమోదు బాధ్యతగా తీసుకోండి

శ్రీకాళహస్తి, నవంబర్ 4 ప్రభాతవార్త :

ఓటరుగా నమోదు మన బాధ్యత అని వైఎస్ఆర్‌సిపి బలపరచిన అభ్యర్థి విజయమే లక్ష్యమని ఆప్కో మాజీ డైరెక్టర్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మిద్దెలహరి తెలిపారు. పట్టణంలోని నగరివీధిలోని మిద్దెలహరి యువసేన కార్యాలయంలో రాయలసీమ తూర్పు జిల్లాల పట్టభద్రతుల మరియు టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నిలకు సంబందించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్కిమ్స్ డిఎడ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీకుమార్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటు నమోదుకు నాలుగు రోజులు మాత్రమే గడువు ఉన్నందున ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పట్టభద్రులు, విద్యార్థులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఇసుకమట్లబాల, దావాలగిరి, రామచంద్రబాబు, నున్నాచందు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే రోజులు ప్రకృతి వ్యవసాయందే : ఇఓ

తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:

రానున్న కాలంలో తిరుమలలో భక్తులకు అన్నప్రసాదాలు అందించేందుకు టిటిడికి అవసరమైన అన్ని వంటసరుకులను ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించనవే కొనుగోలు చేస్తామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేపట్టేందుకు గోమూత్రం,గోమయంతో భూసారాన్ని పెంచాలని అన్నారు. శుక్రవారం శ్వేతలో ప్రకృతి వ్యవసాయ రైతులతో ఇఓ ధర్మారెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుసాధికారసంస్థ ఛైర్మన్ విజయకుమార్ ,మార్క్‌ఫెడ్ ఎండి ప్రద్యుమ్న, టిటిడి జెఇఒ సదాభార్గవి,టిటిడి మార్కెటింగ్ జిఎం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. గోఆధారిత వ్యవసాయంతో పండించిన పలు రకాల కూరగాయలు,పండ్లను ప్రదర్శనలో ఉంచారు.

మురికి కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

నారాయణవనం, నవంబర్ 4 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీ దూండి వినాయకుని ఆలయం నుంచి అక్కసానిగుంట వరకు మురికికాలువ నిర్మాణానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం ఉదయం 8.30గంటలకు భూమిపూజ చేశారు. ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే సుమారు 12 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో సుమారు 180 మీటర్ల వరకు మురికికాలువను నిర్మించడం జరుగుతుందని, మిగిలిన పనులను పంచాయతీ గ్రాంటుతో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ పైనాన్సియల్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్, ఎంపిపి పి దివాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి పి సుదర్శన్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ ఇ సొరకాయులు, వైస్‌ఎంపిపి శివశంకర్, డిసిసిబి డైరెక్టర్ ఊరప్ప, కో ఆప్షన్ మెంబర్, సోడా మణిరెడ్డి, సర్పంచ్ కెజి శారదమ్మగణేషన్, అర్‌డబ్లుఎస్ డిఇఇ దామోధరంనాయుడు, ఎంపిడిఓ గుణశేఖర్, అర్‌డబ్లుఎస్ ఎఇఇ హేమాద్రి, నారాయణవనం రూరల్ సిఐ సురేష్‌కుమార్, ఎస్ఐ పరమేష్‌నాయక్, సర్పంచులు మురుగేశం, అయ్యప్ప శశికళ, ధర్మలింగం, రమేష్, ఏలుమలై, నాగూరు, నాయకులు ఆర్‌డి ఏకాంబరం, శివకుమార్, మోహన్, రామన్, లక్ష్మణన్, మనోహర్‌మొదలి, దిల్లీ, సొరకాయులు, గోపాల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కైలాసకోన కొండకు వెళ్లే మార్గంలో ముళ్ల కంచె ఏర్పాటు

నారాయణవనం, నవంబర్ 4 ప్రభాతవార్త :

మండలంలోని అరణ్యంకండ్రిగ పంచాయతీ కైలాసకోనలో చైర్మన్ సుబ్రమణ్యంయాదవ్,ఇఒ కృష్ణానాయక్,పాలకమండలిసభ్యులు కొండకు ఎక్కే మార్గంలోని ముందర భాగాన్ని ఇనప ముళ్ల కంచెను ఏర్పాటు చేశారు.వాస్తవానికి కొండపైకిఎక్కడానికి పర్యటకులకు అనుమతి లేదు. అయితేఅధికారులకు,సిబ్బందికితెలియకుండాకొండపైకి ఎక్కడాన్ని పూర్తిస్థాయిలోనిషేధించడంకోసంకంచెను ఏర్పాటు చేశామని తెలిపారు.

**తెప్పపై

కాణిపాకం హుండీ ద్వారా 97.07 లక్షలు ఆదాయం

కాణిపాకం, నవంబర్ 4 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా 97.07 లక్షల రూపాయలు ఆదాయంగా వచ్చింది. శుక్రవారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎస్.రాణా ప్రతాప్‌ల ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా 18 రోజులకు గాను హుండీల ద్వారా 97,08,843 రూపాయలు ఆదాయంగా లభించింది. అలాగే 42 గ్రాముల బంగారు, 3 కిలోల 600 గ్రాముల వెండి ఆదాయంగా వచ్చింది. దీనితో పాటు 907 అమెరికా డాలర్లు, 25 ఇంగ్లాండ్ ఫౌండ్స్, 355 ఆస్ట్రేలియా డాలర్లు, 10 సింగపూర్ డాలర్లు, 30 యూఏఈ దినార్స్ ఆదాయంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యుల మువ్వల నరసింహులు శెట్టి, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఏకాంబరం, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, ఎస్వీ.కృష్ణారెడ్డి, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, శ్రీనివాస్, శివప్రసాద్, ఉమేష్. రవి, కాణిపాకం యూనియన్ బ్యాంకు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెల్‌బోర్న్ రోడ్డు ప్రమాదంలో ఐరాల యువకుడి దుర్మరణం

-సంక్రాంతికి వస్తానని...తిరిగి రాని లోకాలకు...

ఐరాల, నవంబర్ 4 ప్రభాతవార్త:

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐరాల మండలం పొలకల గ్రామ పంచాయతీ గుట్టకిందపల్లె యల్లంపల్లెకు చెందిన యువకుడు దుర్మరణం పాలైనట్లు శుక్రవారం బంధువు లకు సమాచారం అందింది. వివరాలిలా వున్నాయి. మండలంలోని గుట్ట కింద యల్లంపల్లెకు చెందిన కుసుమ కుమారి, మోహన్ నాయుడు కుమారుడు సాయి రోహిత్(28) అనే యువకుడు 2016లో ఎంఎస్ చదువుకునేందుకు ఆస్ట్రేలియాలోని మోల్‌బోర్న్‌కు వెళ్ళాడు. అక్కడ చదువుకుంటుండగా 2017 తండ్రి మృతి చెందడంతో స్వగ్రామానికి వచ్చి వెళ్ళాడు, అప్పటి నుండి మెల్‌బోర్న్‌లో పార్ట్‌టైం ఉద్యోగం చేస్తూ అక్కడే వుంటున్నాడు. ఈనేపథ్యంలో విధుల కోసం కారులో వెళుతూ మెల్‌బోర్న్ సమీపంలోని గుల్‌బర్‌వ్యాలీ హైవేలో సియోమోర్ వద్ద పొగమంచు కారణంగా రోడ్డు సక్రమంగా కనపడక రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొన్నాడు. దీనితో తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈవిషయాన్ని స్థానిక పోలీసులు ఇన్‌స్టాగ్రాం ద్వారా గుర్తించి మృతుని బంధువులకు సమాచారం అందించారు. దీనితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. సాయిరోహిత్ మృతదేహాన్ని ఇండియాకు తరలించడానికి మెల్‌బోర్న్‌లోని తెలుగు సంఘం వారు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు మృతుని బంధువులు తెలిపారు. మృతుడు సాయిరోహిత్ కుసుమ కుమారి, మోహన్‌నాయుడు దంపతులకు ఏకైక కుమారుడు. ఇదిలా ఉండగా వచ్చే జనవరిలో సం క్రాంతికి స్వగ్రామానికి వస్తానని, గ్రామంలో ఇళ్ళు కట్టుకుని పెళ్ళి చేసుకుని గ్రామంలోనే వుంటానని గత కొద్ది రోజుల క్రితం కుటుంబసభ్యులకు తెలిపినట్లు బంధువులు తెలిపారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : మాజీ ఎమ్మెల్యే హేమలత

నారాయణవనం, నవంబర్ 4 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌చౌదరిని గెలిపించాలంటూ సత్యవేడు మాజీ టిడిపి ఎమ్మెల్యే హెచ్‌హేమలత, ఆమె కుమార్తె డాక్టర్ హెలెన్ హేమలతలు శుక్రవారం నారాయణవనం మండలంలో ప్రచారం చేశారు. జాతీయ టిడిపి అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చమ నాయుడు ఆదేశాల మేరకు మండలంలోని అరణ్యంకండ్రిగ, వెత్తలతడుకు పంచాయతీల్లో పటట్టభద్రులను కలిసి టిడిపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే టిడిపి సీనియర్ నాయకులు బాలరామనాయుడు కుమారుడు బాలచంద్రనాయుడుని కలిశారు. పట్టభద్రుల ఎన్నికలకు సంబందించి నమూనా పత్రాలను అందజేశారు. అనంతరం కీళగరం పంచాయతీ టిడిపి గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి గుర్రప్ప తిరుపతి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో ఆయన్ని పరామర్శించారు. వారితో పాటు టిడిపి మాజీ అధ్యక్షులు పి గిరిబాబు, టి షణ్ముగం, కెవిబిపురం మండల మాజీ అధ్యక్షులు మునస్వామియాదవ్, నాయకులు కుమార్, మునివేలు, కె వాసుదేవన్, పొట్టభ, చిన్న, మణి, వెంకటేష్, ముత్తు, కుమరేషన్, ఏకాంబరం, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి స్కేటింగ్ క్రీడాకారుల ప్రతిభ

తిరుపతి (క్రీడ), నవంబర్ 4, ప్రభాతవార్త :

విశాఖపట్నంలో జరిగిన రోలర్ స్కేటింగ్ పోటీలలో తిరుపతికి చెందిన క్రీడాకారులు పథకాలు సాధించారు. అక్టోబర్ 26వ తేది నుంచి 30 తేది వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ 2022 పథకాలు సాధించిన తిరుపతి క్రీడాకారులు దేవి శ్రీ ప్రసాద్, మూడు బంగారు పతకాలు సాధించగా జశ్వంత్, రెండు గోల్డ్ పథకము ఒకటి సిల్వర్ పథకాలు సాధించగా శ్రీ వత్సంకిత, రెండు గోల్డ్ ఒక సిల్వర్, పునీత, ఒక గోల్డ్ ఒక బ్రాంచ్ సరస్వతి, మూడు బంగారు పథకాలను సాధించారు. క్రీడాకారుల్ని జాయింట్ కలెక్టర్ బాలాజీ అభినందనించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బాలజీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పథకాలను సాధించాలని అన్నారు. సెట్విన్ సిఈవో మురళీకృష్ణ, క్రీడల్లో రాణిస్తున్న స్కేటింగ్ క్రీడాకారుల కోచ్ వి.జి. ప్రేమ్‌నాథ్‌ను అభినందించారు.

అన్నమాచార్యలో డ్రోన్స్ టెక్నాలజీపై శిక్షణ కార్యక్రమం

రేణిగుంట, నవంబరు 4 ప్రభాతవార్త:

స్థానిక కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం, డిజైన్ హావరింగ్ ఆఫ్ ఏరియల్ వెహికల్ అనే అంశంపై అక్టోబరు 31వ తేదీ నుంచి వారం రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కోయంబత్తూరు గ్రీవ్‌టెక్ అవియేషన్ సంస్థ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కార్తికేయన్, సోర్సింగ్ ఆఫీసర్ నెహ్రూ ముఖ్య అతిథులుగా పాల్గొని అధ్యాపకులకు ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు అసెంబ్లింగ్ ఆఫ్ డ్రోన్స్ టేక్ ఆఫ్ అండ్ ల్యాండింగ్ ఆఫ్ డ్రోన్స్ అనే అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. సి.నాథమునిరెడ్డి మాట్లాడుతూ డ్రోన్స్ ఉపయోగాలు గురించి వివరించారు. హెచ్‌వోడీ డాక్టర్ ఎన్.పుష్పలత మాట్లాడుతూ మానవ రహిత వైమానిక వాహనాల నైపుణ్యతను గురించి వివరించారు. కార్యక్రమంలో 200 మంది ఈసీఈ చివరి సంవత్సరం విద్యార్థులు, అధ్యాపకులు పి.హరీష్, ఎన్.దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకాశ దీపాన్ని వెలిగించిన ప్రద్యుమ్న

శ్రీకాళహస్తి,నవంబర్ 4 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీకమా సంలో నిర్వహించే ఆకాశ దీపం కార్యక్రమాల్లో శుక్రవారం గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన, శ్రీకాళహస్తీ శ్వరాలయంలో అమలు చేసే మాస్టర్ ప్లాన్ భూముల సేకరణలో కీలకంగా వ్యవహరించి అమలు చేసిన ప్రస్తుత మార్కెటింగ్ శాఖ కమిషనర్ ప్రద్యు మ్న పాల్గొన్నారు. ప్రద్యుమ్న కుటుం బ సమేతంగా రాగా ఆయనకు ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.కాగా సాయంత్రం ఆలయంలోని కోట మండపం వద్ద నిర్వహించే కార్తీక దీపం ఆవిష్కరణను గావించారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు డెప్యూటీ ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి,ఆలయ ఇన్స్పెక్టర్ హరిబాబుయాదవ్, ఎపిఆర్ఓ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కొక్కరుగా ఆరిపోతున్న తెలుగు(దేశం) వెలుగులు

తడ, నవంబర్ 4 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి సూళ్లూరుపేట ఆ పార్టీకి కంచుకోటగా ఉండేది. ఎంతోమంది ఇక్కడి నుంచే రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఎంతో ఎత్తుకు ఎదిగారు. 1982లో సామాన్యుల పార్టీగా పేరు తెచ్చుకున్న టీడీపీ సూళ్లూరుపేట ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయినప్పటికీ నాయకులను తయారు చేయడంలో ఎప్పుడూ ముందుంది. అయితే ఆ పార్టీ వరుస విజయాలకు ఇటీవల బ్రేక్ పడింది. ఇందుకు ప్రధాన కారణం పార్టీలో ఉన్న సీనియర్ నేతలు ఒక్కొక్కరు వివిధ రకాలుగా దూరమవుతున్నారు. అందులో ప్రత్యేకించి టీడీపీ నేతల అకాల మరణాలు పార్టీ వర్గాల్లో కలత పెంచుతున్నాయి. తాజాగా నాయుడుపేటకు చెందిన మాజీ నుడా డైరెక్టర్ గూడూరు రఘునాథరెడ్డి మరణించారు. గతంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్‌గా ఉన్న మల్లెమాల రాఘవరెడ్డికి రఘునాథరెడ్డి స్వయానా అల్లుడు. మల్లెమాల నాయుడుపేట నుంచి రాజకీయ ప్రస్థానం చేసి జిల్లాస్థాయికి ఎదిగారు. అనంతరం ఆయన మరణించారు. ప్రస్తుతం రఘునాథరెడ్డి కూడా వయస్సు మీరకుండానే చనిపోయారు. సూళ్లూరుపేటలో తిరుగులేని రాజకీయ నేతగా చక్రం తిప్పిన వేనాటి మునిరెడ్డి తక్కువ వయస్సులోనే మృతిచెందడం అప్పట్లో విషాదం. వేనాటి ఇక్కడి నుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి మండలాధ్యక్షునిగా, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షునిగా, అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రెసిడెంట్‌గా ఎన్నికై ఎంతోమంది నేతలను తయారు చేశారు. సూళ్లూరుపేట సమీపంలోని తడ మండలం వాటంబేడు కుప్పానికి చెందిన బొమ్మన్ సుందరయ్య బీసీ నేతగా ఎదిగి రాష్ట్రస్థాయి పదవులు సాధించారు. పులికాట్ జాలర్ల నాయకునిగా, తడ ఎంపీపీ, జడ్పీటీసీగా బొమ్మన్ రాజకీయ ఎదుగుదల కనిపించింది. అయితే ఆయన కూడా పార్టీ పదవులలో ఉన్నప్పుడే చనిపోయారు. తడ మండలంలో ఎన్నోసార్లు పార్టీ అధ్యక్షునిగా ఉంటూ జిల్లా, రాష్ట్ర టీడీపీ పదవులు సాధించిన వేనాటి పరంధామిరెడ్డి గత ఏడాది కన్నుమూశారు. ఆయన పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలోనే ఉన్న అతికొద్దిమందిలో ఒకరు. నాయుడుపేటలో పెసల జయబాబు, సూళ్లూరు పేటలో అలవల వెంకటేశ్వర్లు గుప్తా.. ఇలాంటి ప్రముఖులు కూడా తెలుగుదేశం పార్టీలో ఉండి పలు పదవులు పొంది అనంతరం వయస్సు మీరకుండానే మృతిచెందారు. ప్రస్తుతం పార్టీలో ఉన్నారా లేరా అన్నట్లుగా కొంతమంది సీనియర్ నేతలు పార్టీ కార్యక్రమాలను నడిపించలేకపోతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరికొందరు ప్రముఖ నేతలు టీడీపీకి గుడ్ బై కొట్టి ఫ్యాన్‌కు జైకొట్టారు. ప్రస్తుతం సూళ్లూరుపేటలో పార్టీ పరిస్థితి మళ్లీ గాడిలో పడాలంటే అధిష్టానం ఇక్కడ రాజకీయాలు చక్కదిద్దాల్సిన అవసరాన్నిపలువురు గుర్తు చేస్తున్నారు. రిజర్వుడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్ కోసం అప్పుడు పోటీ మొదలవగా, సీనియర్లు ఒక్కొక్కరుగా దూరమైన ఈ పార్టీని జూనియర్లుఏ విధంగా కాపాడుకుంటారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

పవన్‌కు ఎలాంటి ప్రమాదం జరగకూడదని జనసైనికుల మొక్కులు

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 4 ప్రభాతవార్త:

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను అంతమొందించాలని గత రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఆలయ నివాసం వద్ద గుజరాత్‌కు చెందిన కొందరు దుండగులు రెక్కీ నిర్వహించిన విషయం విధితమే.ఇందులో భాగంగా పవన్‌కు ఎలాంటి ఆపదా రాకూడదని,ప్రమాదం జరగకూడదని కోరుతూ శుక్రవారం అలిపిరి పాదాల చెంత జనసేన పిఏసి సభ్యుడు,జిల్లా ఇన్‌ఛార్జ్ డా॥పసుపులేటి హరిప్రాద్ ఆధ్వర్యంలో నగరంలోని జనసైనికులు వెంకటేశ్వరస్వామికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు కోరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డా॥హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని నిరంతరం విశ్వ ప్రయత్నం చేస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.అలాంటి గొప్ప నాయకుడిపై జరుగుతున్న కుట్రలు,కుతంత్రాల నుండి ఆయనను సురక్షితంగా ఉంచేలా చేయాలని ఆ వెంకటేశ్వరస్వామిని కోరుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి,వీర మహిళలు కీర్తన,అమృత,కోకిల,నాయకులు బాబ్జి,హేమంత్, సుమన్,తదితరులు పాల్గొన్నారు.

మీ కోసం నేనున్నాను : గాలి భానుప్రకాష్

విజయపురం, నవంబరు 4 ప్రభాతవార్త :

మీ కోసం నేను వున్నాను, అధైర్యపడకండి అంటూ నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ ప్రజలకు భరోసా ఇచ్చారు. శుక్రవారం మండలంలోని మల్లారెడ్డికండ్రిగ, శ్రీహరిపురం పంచాయతీల్లో మీ కోసం - మీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనకు ముగింపు పలకాలంటే, ప్రజల కష్టాలు తీరాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. అధికారులు వైసిపి తొత్తులుగా మారి వ్యవహరిస్తుండడం వల్ల రాష్ట్రంలో అరాచకం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టభద్ర ఓటర్ల నమోదు ప్రక్రియలో కూడా అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రజలు టిడిపికి స్వాగతం పలుకుతున్నారని, రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని పేర్కొన్నారు. అనంతరం పాతార్కాడులో అనారోగ్యంతో మృతి చెందిన నారాయణరాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చినబాబు, మండల టిడిపి అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబు యాదవ్, చిత్తూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదరి ్శ బాలసుబ్రమణ్యంరాజు, నాయకులు దశరథరాజు, చిన్నబ్బరాజు, సుధాకర్‌రాజు, రాఘవుల రాజు, శివలింగం, గోవిందరాజులు, దాము, డిఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ సూచనలతో నడుస్తున్న పోలీసులు : తెదేపా

శ్రీకాళహస్తి, నవంబర్ 4 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తిలోని పోలీసులు శాసనసభ్యుని ఆదేశాలతో పనిచేస్తూ తెలుగుదేశంపార్టీ నేతలపై అక్రమకేసులు బనాయిస్తున్నారని శుక్రవారం తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నరసింహయాదవ్ మరి కొందరు తెలుగుదేశంనేతలు జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డికి వివరించారు. తెలుగుదేశం నేతలపై అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించారు. సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తే ఎస్సి ఎస్టి కేసులు బనాయించి వేధిస్తున్నారని పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళినా కేసులు పెట్టే సంప్రదాయాన్ని శ్రీకాళహస్తి పోలీసులకే తగిందని దేశం నాయకులు ఫిర్యాదు చేశారు. మైనర్ బాలికను అపహరించి హతమార్చాడన్న తల్లిదండ్రుల ఆవేదనపై తెలుగుదేశం నేతలు ప్రశ్నిస్తే వైసిపి నాయకుడు 14మంది దేశం నాయకులపై కేసులు బనాయించమని పోలీసులకు ఆదేశిస్తే వారు ఒకే సంఘటనకు సంబందించి మూడు కేసులు బనాయించడం న్యాయమా అని ప్రశ్నించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు నరసింహయాదవ్‌మాట్లాడుతూశ్రీకాళహస్తినియోజకవర్గంలో పోలీసులు ఎంఎల్ఏ చేతిలో కీలుబొమ్మలుగా మారారని ప్రశ్నించినా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపినా వినతిపత్రం ఇవ్వడానికి పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళినా రకరకాల ఆవేదనలతో కేసులు పెట్టడం న్యాయమా? అని ప్రశ్నించారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులే అధికార పార్టీతో కుమ్మక్కై తెలుగుదేశం నేతలను వేధించడం బాధాకరం అన్నారు. ఎస్పి కలసిన వారిలో తిరుపతి కార్పొరేటర్ ఆర్‌సి.మునికృష్ణ, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు, తిరుపతి పట్టణ అధ్యక్షుడు చినబాబు, మనోహరాచారి, టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు లక్ష్మిపతినాయుడు,పెరుమాళ్‌మధు, రేణిగుంటమండ లాధ్యక్షుడుమునిచంద్రారెడ్డి,చిన్నారెడ్డి,మహబూబ్‌బాషా, భాస్కర్‌యాదవ్, ఉదయ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

అందరి సమన్వయంతో సమస్యల పరిష్కారం

తిరుపతి,నవంబర్ 4ప్రభాతవార్త:

నూతనంగా ఏర్పాటైన తిరుపతి జిల్లాలో ప్రతి ఒక్క డీలరు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వక్తలు నిర్ణయించారు. తిరుపతిలోని స్పిక్ అతిథిగృహంలో శుక్రవారం ఉదయం తిరుపతి జిల్లా ఎరువులు,పురుగు మందులు,విత్తనాల డీలర్ల మొదటి సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో నెల్లూరు జిల్లా నుంచి 14మండలాలు, చిత్తూరుజిల్లా నుంచి 20మండలాలు కలిపి 34 మండలాలు ఉన్నాయన్నారు. ప్రతి మండలం నుంచి కార్యవర్గసభ్యులు ఉండాలని, జిల్లా స్థాయిలో ఉన్నవాళ్ళు ప్రతిరోజూ సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ డీలర్లు అందరికీ సహాయ సహకారాలు అందించాలని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క డీలర్‌కు సమస్య వచ్చినా, జిల్లాలోని అందరు డీలర్లు మద్దతుగా నిలవాలని తీర్మానించారు.

సిఎం రమేష్‌కు సత్కారం

శ్రీకాళహస్తి, నవంబర్ 4 ప్రభాతవార్త

రాజ్యసభ హౌస్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన బిజెపి రాజ్యసభ సభ్యులు సిఎం.రమేష్‌ను బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా.ఆనంద్‌కుమార్, బిజెపి పార్టీ సభ్యులు కలసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా ఆయనకు శ్రీకాళహస్తీశ్వరస్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలను అందించి సత్కరించారు.కార్యక్రమంలోపలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్షణ..ట్రాఫిక్‌లే కాదు..ప్రజల ఇబ్బందులు పరిష్కరిస్తాం

-గుంతలు పడిన రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

శ్రీకాళహస్తి, నవంబర్ 4 ప్రభాతవార్త

పోలీసులు ఎప్పుడు తమ విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉంటారు. ఓవైపు ప్రజల రక్షణ, మరో వైపు ట్రాఫిక్ చిక్కులు తొలగింపులో ఉండే పోలీసులు ఇటీవల పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో కురిసిన వర్షానికి రోడ్లన్నీ గుంతలమయం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పోలీసులు గుర్తించారు. ముఖ్యంగా ఎపిసీడ్స్ కూడలి వద్ద ఉన్న ఆర్చీ వద్ద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రమాదాలు జరుగుతాయని గుర్తించిన ట్రాఫిక్ ఎఎస్ఐలు రియాజ్ తమ సిబ్బందితో గుంతలను పూడ్చి వేసేందుకు ట్రాక్టర్లలో రబ్బిష్‌ను తెప్పించి మట్టిపోయించారు. ఇటీవల వర్షాలకు పట్టణంలోనే కాకుండా పట్టణ పరిసరాల్లోను రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. పట్టణంలోని ప్రధానప్రాంతాల్లో రోడ్లపై ఏర్పడ్డ గుంతలను పూడ్చివేసేందుకు కూడా చర్యలుతీసుకుంటామన్నారు. వర్షాలకు ద్విచక్ర వాహనాదారులు కూడా అతివేగంగా వెళ్ళకుండా నెమ్మదిగా వెళ్ళాలని ట్రాఫిక్ ఎఎస్ఐ రిజాయ్ సూచించారు.ఈసందర్భంగాపోలీసులుచేపట్టినకార్యక్రమాన్ని పలువురు ప్రజలు అభినందించారు.

న్యాయం అడిగిన టిడిపి నాయకులపై కేసులా ? : షణ్ముగరెడ్డి

పుత్తూరు, నవంబరు 4 ప్రభాతవార్త :

కాళహస్తిలో ఒక మైనర్ బాలికకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన తెలుగుదేశం పార్టీకి చెందిన రాష్ట్ర కార్యదర్శి గురవారెడ్డి, ఇతర బిసి నాయకులు 14 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయించడం దారుణమని టిడిపి బిసి సెల్ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు సిహెచ్.షణ్ముగరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళహస్తి మండలం రామాపురంలో వాలంటీర్‌గా పనిచేస్తున్న వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను కిడ్నాప్ చేశాడని పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలి తల్లితండ్రులు ఫిర్యాదు చేశారని తెలిపారు. వీరికి న్యాయం జరగకపోవడంతో టిడిపి నాయకులు జోక్యం చేసుకుని మైనర్ భాలికను అప్పగించాలని కోరారని, అయితే న్యాయం అడిగిన పాపానికి తమ పార్టీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరేళ్ల వయస్సు బాలిక నుంచి 60 ఏళ్ల మహిళ వరకూ అత్యాచారాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దిశ యాప్, దిశ పోలీస్‌స్టేషన్లు, దిశ పోలీసులు ఏం చేస్తున్నారో తెలియడం లేదన్నారు. నిధులు, విధులు లేని కార్పొరేషన్లకు బిసిలకు ఇచ్చి, నిధులు, విధులు వున్న కార్పొరేషన్లను రెడ్డి సామాజిక వర్గానికి కట్టబెట్టారని ఆరోపించారు. దీనిని బట్టి ఈ ప్రభుత్వానికి బిసిలపై ఏ పాటి ప్రేమ వుందో అర్థమవుతోందని తెలిపారు. కాళహస్తిలో బిసి నాయకులైన గురవారెడ్డి తదితరులపై పెట్టిన అక్రమ కేసులు బేషరుతుగా ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి జిల్లా టిఎన్‌టియుసి సమన్వయ కార్యదర్శి మణి రెడ్డి, జిల్లా బిసి సెల్ మీడియా సమన్వయకర్త మహేష్ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో అటవీక పాలన నడుస్తుంది

-తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి

తిరుపతిరూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై దాడి అమానుషమని, పోలీసుల వైఫల్యానికి నిదర్శనమని తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ. ఈశ్వరరెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. నందిగామలో టిడిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోడ్ షోలో కాన్వాయ్ దాడి చేయడమే కాకుండా పిఎస్‌ను గాయపరచడం దారుణం అన్నారు. చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై దాడిని నిరసిస్తూ శుక్రవారం చెర్లోపల్లి కూడలి వద్ద టిడిపి శ్రేణులు భైఠాయించి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ నందిగామలో చంద్రబాబుకు ప్రజలు జననీరాజనాలు పలుకుతుంటే చూసి ఓర్వలేకనే వైసిపి రౌడీ మూకలు రాళ్లదాడి చేసాయన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని, అటవీకపాలన స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. అయ్యన్నపాత్రుడిని కూడా అర్థాంతరంగా అరెస్ట్ చేసారన్నారు. అధికార వైకాపా ప్రభుత్వం కక్షసాధింపు పాల్పడుతుందని వాపోయారు. రాబోయే ఎన్నికలలో పులివెందుల రాజకీయానికి రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడతారన్నారు. రాష్ట్రంలో పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనబడుతుందని, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా లేక పోతే శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మధుశేఖర్, పేరూరు శ్రీనివాసులు, కత్తి సుధాకర్, శ్రావణకుమార్‌రెడ్డి, మంగళం భాస్కర్‌రెడ్డి, హేమలత, మంతాజ్ భేగం, మునిరత్నం, ఎన్టీఆర్ రాజు, ఊసిరిపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యంలో 'జెట్టీ' సినీ హీ